

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

# దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు

### కలెక్టర్ అధికారులకు ఆదేశాలు

భువనగిరికలెక్టరేట్, జూన్ 16 : వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తులు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో అర్జీలనుంచి వచ్చిన దరఖాస్తులను వివిధ శాఖల అధికారులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సీజనల్ వ్యాధులు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, భూ భారతి, విద్యా సంస్థలు, సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనులపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, జెడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : ఫిజియోథెరపిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి (సోమ , గురువారం ) రెండు రోజులు భవిత కేంద్రంలో డాక్టర్ ప్రియాంక సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఫిజియోథెరపిస్ట్ ప్రియాంక, భవిత కేంద్రం నిర్వాహకురాలు సుధామణి, ఐఈఆర్పీ సూర్యనారాయణ, కేర్ గివర్ పెంటమ్మ, దివ్యాంగులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపులో పాల్గొన్న ఎంఈఓ ప్రభాకర్



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, తదితరులు

# రవి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలి

భువనగిరికలెక్టరేట్, జూన్ 16 : ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట నివాసంలో ఆత్మహత్య చేసుకున్న గంధమల్ల రవి ఆత్మహత్య ఘటనపై పోలీస్ సీనియర్ అధికారిచే సమగ్ర విచారణ చేపట్టాలని యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రె వెంకటయ్య మాట్లాడుతూ గంధమల్ల రవి ఆత్మహత్యపై సంపూర్ణ విచారణ చేసి నిజాలను నిగ్గు తేల్చాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రవి మృతదేహాన్ని రాత్రికి రాత్రే పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించడం వెనక ఉన్న మర్మం ఏమిటో తేలాలన్నారు. రవి ఆత్మహత్యలో పోలీసుల అత్యుత్సాహం చేశారని, ఆత్మహత్యకు గల కారణాలను సమగ్రంగా తెలియాలంటే పూర్తి విచారణ చేపట్టి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



వస్త్రాలను పరిశీలిస్తున్న ఐఏఎస్ అధికారుల బృందం

# ఇక్కత్ కళానైపుణ్యం భేష్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : ఇక్కత్ కళా నైపుణ్యాలు భేషుగ్గా ఉన్నాయని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రొబేషనల్ ఐఏఎస్ అధికారుల బృందం కొనియాడారు. సోమవారం ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ డిస్ట్రిక్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఐదు మంది ఐఏఎస్ అధికారుల బృందం భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు. పోచంపల్లి చేనేత సహకార సంఘంలో పట్టుచీరల ఇక్కత్ వస్త్రాలను తిలకించారు. స్థానిక టూరిజం పార్కులో చేనేత మగ్గాలపై వస్త్రాల తయారీ ప్రక్రియలను పరిశీలించారు. ఇక్కత్ డిజైన్లను చూసి చేనేత కళాకారుల నైపుణ్యాలను కొనియాడారు. ఈ బృందంలో ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు సౌరభశర్మ, సలోనిచాబ్రా, హర్షదరి, కరోల్ యాన్‌చింగ్‌తీ అన్‌మావి, కొయ్యడ ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హైండ్లుమ్ ఏడీ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై గుత్తా వెంకటరెడ్డి, పోచంపల్లి చేనేత సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయకేతనం

యాదగిరిగుట్ట, జూన్ 16: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి వార్షిక ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విజయకేతనం ఎగరేశారు. హెచ్ఈసీ గ్రూప్‌లో గుండ్లపల్లికి చెందిన ఆరె అభిలాష 500 మార్కులకు గానూ 484 మార్కులను సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మంజుల ఆధ్యాపక బృందాన్ని అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



తీవ్రగాయాలతో పడిఉన్న వెంకట్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : బైక్‌పై అతివేగంగా ప్రయాణిస్తూ అదుపు తప్పి రాయిని ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో లేబర్ పని కోసం పోచంపల్లి నుంచి ప్రతి రోజూ వచ్చి వెళ్తుంటారు. సోమవారం కొత్తగూడెం నుంచి పోచంపల్లికి వెంకట్, విష్ణు, సుధీర్ అనే యువకులు బైక్‌పై అతివేగంగా వస్తుండగా అదుపుతప్పి జలాల్‌పూర్ పరిధిలో రోడ్డు పక్కనే రాయిని ఢీకొట్టారు. దీంతో వెంకట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి బాధితులను తరలించారు.

# బంగారం, వెండి మాయం

మోత్కూరు, జూన్ 16: ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురైన ఘటన కొండాపురంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల, బాధితుల కథనం ప్రకారం .. గ్రామానికి చెందిన మన్నె బుచ్చి రాములు తన ఇంట్లోని బీరువాలో మూడున్నర తులాల బంగారు అభరణాలు, 15 తులాల వెండి ఆభరణాలు దాచుకున్నారు. తాము వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లినప్పుడు బీరువాకు తాళం తీసి సొమ్ములను మాయం చేశారని బాధితుడు బుచ్చిరాములు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రొబేషనరీ ఎస్సై నోయల్‌రాజ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

PLOT FOR SALE

★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-


Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777625, 9182777635 | | దేవరకొండ: 9182777635 |
| హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638 |
| మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638 |

# అంగన్వాడీలో చేరిన బీహార్ పిల్లలు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : మున్సిపల్ పరిధిలోని రామ్‌నగర్ కాలనీలో బీహార్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు కూలీల పిల్లలను మహమ్మాయి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చేర్పించారు. బడికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నారని సమాచారం తెలుసుకుని వారి కుటుంబాలను బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు వేముల సుమన్‌గౌడ్ సంప్రదించారు. డబ్బులు లేక చదివించడం లేదని పిల్లలు ఇంట్లోనే ఉంటూ ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని మనసు చెల్లించిన సుమన్‌గౌడ్ వెంటనే మహమ్మాయి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ స్కూల్లో టీచర్లతో మాట్లాడి పిల్లలను చేర్పించారు. ఎవరైనా చదువుకోకుండా వృథాగా పిల్లలు ఇంటి వద్ద ఉంటున్న వారిని పాఠశాలలో చేర్పించి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని సూచించారు.



అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించిన బీఆర్ఎస్‌వై నాయకుడు వేముల సుమన్‌గౌడ్

# మంత్రి సీతక్కను కలిసిన మాజీ సర్పంచులు



మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇస్తున్న సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

రాజాపేట, జూన్ 16 : గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సోమవారం హైదరాబాదులో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, అలాంటి బిల్లులన్నీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మాజీ సర్పంచులు అప్పులు చేసి మరి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారని, చేసిన అప్పులు తీర్చలేక ఎంతోమంది మాజీ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూరు(ఎం), జూన్ 16 : మండల కేంద్రానికి చెందిన బట్టు గంగమ్మ 2019లో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుకుంది. గంగమ్మ భర్త నాలుగు సంవత్సరాల క్రితం పక్షవాతం రావడంతో మంచానికే పరిమితమై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో తోటి స్నేహితులు సోమవా రం రూ.20వేలసాయం అందజేసి అండగా నిలిచారు. మల్లం రవి, తవిటి రాజు, వెంకటేశ్, ప్రభాకర్, నరేశ్ పాల్గొన్నారు.

## భూభారతి సదస్సును వినియోగించుకోవాలి

భువనగిరికలెక్టరేట్, జూన్ 16 : భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అంజిరెడ్డి సూచించారు. సోమవారం వీరవెల్లిలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని, అందుకోసం భూభారతి రెవెన్యూ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు కంచి మల్లయ్య, మాజీసర్పంచ్ తంగళ్లపల్లి కల్పనశ్రీనివాసాచారి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కంచి లలితామల్లయ్య, గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొంగను పట్టించిన ప్రయాణికులు

మోత్కూరు, జూన్ 16: మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సెల్ ఫోన్ దొంగను ప్రయాణికులు పోలీసులకు పట్టించారు. ఈ ఘటన సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో చోటు చేసుకుంది. పోలీసుల, ప్రయాణికుల కథనం ప్రకారం.. మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుడు యాకస్వామి తన స్నేహితుడితో కలిసి బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ప్రయాణికుల రద్దీ బాగా ఉండటాన్ని గమనించిన హైదరాబాద్‌లోని కృష్ణానగర్‌కు చెందిన చరణ్ (19) యాకస్వామి సెల్ ఫోన్‌ను దొంగిలించాడు. బస్సులోపలికి వెళ్లిన ప్రయాణికుడు తన సెల్ ఫోన్ కోసం వెతికాడు. ఎక్కడ కనిపించక పోవడంతో బస్సును దిగిన ప్రయాణికుడు ఆర్టీసీ బస్టాండ్‌లోనే తన స్నేహితుడి సెల్ ఫోన్‌తో కాల్ చేయగా చరణ్ వద్ద సెల్ ఫోన్ మోగింది. గమనించిన చరణ్ సెల్ ఫోన్‌ను చేత పట్టుకుని పరుగెత్తాడు. గ్రామస్తుల సహకారంతో అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రొబేషనరీ ఎస్సై నోయల్ రాజ్ తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండా

బొమ్మలరామారం,జూన్ 16 : ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మర్యాలలో సోమవారం సీపీఐ మండల మహాసభ ఎనగందుల రాజప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై గోదా శ్రీరాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇప్పటికి ప్రజా ప్రయోనాల పరిరక్షణకు పనిచేస్తుందని అన్నారు. భూభారతి ద్వారా పేద రైతులకున్యాయం చేయాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. మండల కేంద్రంలో కూరగాయలు, ఆకుకూరలు రైతులు అమ్ముకోవడానికి ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ, దామోదర్‌రెడ్డి, జంగమ్మ, పల్లపు రాజు, రెడ్యానాయక్, విట్టల్ నాయక్, జ్యోతి పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజలో అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : ఇందిరమ్మ ఇండ్లతోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జూలూరు గ్రామానికి చెందిన మూటపురం ఆండాలు ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరూ ఇందిర ఇండ్లను ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా నిర్మించుకోవాలని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా నాయకులు సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సుర్వి వెంకటేశ్, నాయకులు కాసుల అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, బాబు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

గుండాల, జూన్ 16 : అంబాల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఐదేండ్లు పిల్లలకు ప్రీ స్కూల్ పూర్తయిన సందర్భంగా సర్టిఫికెట్లు, టీసీలు అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, మూడు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని ఆమె తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, వసుమతి, ఆయా వసంత, తల్లులు పాల్గొన్నారు.

## 106 సార్లు రక్తదానం

రాజాపేట, జూన్ 16 : నేమిలే గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి తన పెద్ద కుమారుడు భరతసింహారెడ్డి 14వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ ఎర్రగడ్డ సెయింట్ థెరిసా దవాఖానలో రక్తదానం చేశాడు. తన కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకల సందర్భంగా గత 21 సంవత్సరాలు నుంచి ఇప్పటి వరకూ 106 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. మా కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకల రోజున రక్తదానం చేయడం సంతృప్తిగా ఉందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు.

## కూరెళ్లలో సామూహిక అక్షరాభ్యాసం

ఆత్మకూరు(ఎం), జూన్ 16 : కూరెళ్ల ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తడిసిన మల్లారెడ్డి నోటు పుస్తకాలు అందజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దామోదర్, పాఠశాల హెచ్ఎం రమేశ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

భువనగిరికలెక్టరేట్, జూన్ 16 : పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను, సినీ నటుడు ఆర్ నారాయణమూర్తులను భువనగిరి మాజీ జెడ్పీటీసీ, దళితరత్న అవార్డు గ్రహీత సందెల సుధాకర్ సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శాలువాతో సన్మానించారు. రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణమాదిగ తెలుగు రాష్ట్రాల్లో ప్రజల గుండెల్లో కొలువయ్యారన్నారు. అనునిత్యం ప్రజలను చైతన్యం చేసి, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపారని అన్నారు. అంత గొప్ప వ్యక్తికి పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరమన్నా రు. అదే విధంగా సినిమా నటుడు, దర్శకుడు ఆర్ నారాయణమూర్తి పేద ప్రజల తరపున ఎన్నో సినిమాలు తీసి ప్రజలను చైతన్యం చేశాడని అన్నారు. అనునిత్యం ప్రజల కోసం సినిమాల తీసి ప్రజల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.

## అభయారణ్యాన్ని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ బృందం



అభయారణ్యాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్ బృందం

యాదగిరిగుట్ట, జూన్ 16: హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న నలుగురు ఐఏఎస్ బృందం సోమవారం మండలంలోని ఆంజనేయ అభయారణ్యం అర్బన్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ గణేశ్ వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా ఆటవీ శాఖ అధికారులు అర్బన్ పార్కు విశిష్టత, పరిసర ప్రాంతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## భూ భారతిలో రైతులకు మేలు

ఆలేరురూరల్, జూన్ 16 : భూభారతిలో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. సోమవారం కొలనుపాకలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. భూ సమస్యలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలన్నారు. ఆర్ఐ పూర్ణచందర్‌రాజు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ ఆంజనేయులు

## కోరటికల్ పాఠశాలలో భారీగా కొత్త అడ్మిషన్లు

ఆత్మకూరు(ఎం), జూన్ 16 : కోరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం 13 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు తీసుకుని పాఠశాలలో చేరారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వెంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని బడీడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు, యువజన సంఘం సభ్యులు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కోసమే రైతు నేస్తం



రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు, వ్యవసాయశాఖ అధికారులు

వలిగొండ, జూన్ 16: రైతుల అభివృద్ధి కోసమే రూపొందించిన కార్యక్రమం రైతు నేస్తమని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని వెల్వర్తి, ప్రొద్దుటూర్ రైతు వేదికలల్లో పంటల దిగుబడిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలతో నూతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులు పొందాలని వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రైతులకు సూచించారు. ఏఎంసీ చైర్మన్ భూక్య భీమానాయక్, తహసీల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో..

ఆత్మకూరు(ఎం), జూన్ 16 : రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, మండల ప్రత్యేకాధికారి లావణ్య, మాజీ ఎంపీపీ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ నరేందర్‌గుప్తా, రైతులు పాల్గొన్నారు.

ఫైల్ నేం:16టిటివై80: ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు



మోత్కూరు, జూన్ 16: ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం పాటిమట్ల మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం దశల వారీగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి ఆదుకుంటామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విమల, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు మండల ప్రత్యేకాధికారి యాదయ్య, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, ఎంఏవో కీర్తి పాల్గొన్నారు.